



**సస్యశ్యామలమయి** ప్రకృతి బాల పద్యాలు పలుకుతున్నది. ఉదయాద్రిని బాలభానుడు ప్రజ్వరిల్ల బోతున్నాడు. కాళరాత్రి కదిలింది. కనువిప్పయింది లోకానికి. గ్రామమంతా జన సందోహం. తీరిక లేని కార్యసాధనం. రేయి రాలిన మంచు పలుకులు బిందువులై చిరుగడ్డి పరకలపై ఆభరణాలయి అలరారుతున్నాయి. ఆనందమనేది ఎలాగు ఉంటుంది? అనే ప్రజల ప్రశ్నకు ఆనాడు అచ్చట వెలిసిన ప్రకృతి వెలుగును చూడమని, చూపిస్తే చాలు, ఎంత బాగుంటుందో!

ఆ గ్రామం— గ్రామ గ్రామాలకూ సాలిగూడులా దారులు అల్లుకొని, అంతా ఒకటైన అవనీ పడతికి— సవతి కూతురు గాబోలు! ఆ ఊరుకు దారి ఏదంటే గాలిలోనికి చూడాలి.

ఏనాడు ఏలారో ఆ తెల్లవాళ్ళు! వాళ్ళు పోయితే అని దిగవిడిచిన వుంతలే నేటికీ ఆ ఊరికి గంతలు. అవే దారులు. అయినా ఇళ్ళు గుమ్మటాల్లాగా పేటపేటలుగా జాతికొక వాడగా వెలిశాయి. విడదీస్తూ వీథులు ఉన్నాయి. విడిపోయిన వీథులు ముడి వేసుకు కలుస్తున్నాయి. కలిపేదే కళ్యాం గాబోలు. కట్టి ఉందక్కడ, మండపమంట! ఎవరి పేటలో వాళ్ళకే కోటల్లాగా కట్టి ఉన్నాయి, దేవాలయాలంట! ఎవరి దేవుడు వారివాడే గాబోలు!

ఊరిని వానవేస్తూ చెరువులు ఉన్నాయి నిండిన మంచినీటితో. చెరువులలో చేటల్లా తామర ఆకులు. కాళ్ళు నెత్తిని పెట్టుకొని వెళ్ళిన ఆగంతుకులను ఆహ్వా







# సాల్దేవుడు

నించి, అలసటదీర్చి ఆదమరపించే కలువ పూవులతో చూడముచ్చటగా వెలిసింది, ఆ ఊరు. ఆ ఊరే!

* * *

వాడి వేడి కిరణాలతో వేడి గొలుపుతున్నాడు బాల భాస్కరుడు. ప్రకృతిని వెక్కిరిస్తూ పరుగు తీస్తున్నా డేమో!

"విన్న మొన్నటి లాగ
నన్ను పలకారించు
పల్లమ్మ ఇయ్యాల రాలేదు.
రాలేదు, ఇంకా రాలేదు....."

"నన్ను పలకారించు...." అబ్బ! కూనిరాగం ఆగి పోయింది. ఎండెడెక్కిపోయింది. కడుపు కాలిపోతున్నాది. 'అయ్య మొగుడికి దణ్ణంగాని, అయిన ఆలీశం ఎలాగా అయింది. ఏడొంటికి చన్నీటి తానమన్నా 'పెడదా'మని, నెత్తిమీద ఉన్న పట్టెగడ్డి మోపు ప్రశాంత గంభీరతతో పారుతున్న కాలువగట్టున పడేశాడు.

చుట్టూ కలియజూశాడు.

ఆదేదో గొణిగాడు. నెత్తికి చుట్టిన తలగుడ్డ పంచె తీశాడు. మొలకు కట్టిన మూడు మూరల ఖద్దరుకట్టు విప్పి పైగుడ్డ గోచి పెట్టాడు. చుట్టూ వెదికాడు, ఏదో పారేసుకొన్నవాడిలా.

మూలుగుతూ మునిగాడు కాలవలో. "బుడుగుల మడుగులో దిగి ఆడే గడుగ్గాయిని, నన్నిని కాలవలో నల్లం లేదేమెహె!" అంటూ గట్టు పక్కకి వచ్చి తోము కొన్నాడు ఒళ్ళు. మళ్ళీ మునిగాడు కాలవలో. మధ్యకెళ్ళి ఆరికిడొచ్చాక, పలికిడి లేకుండా గట్టెక్కాడు. గుడ్డలు కట్టాడు. గడ్డిమోపు తన్ని ఎత్తుకోబోయి ఎదురుగా చూచాడు.

● ● ●

అల్లంత దూరాన పల్లమ్మ. ముసిలోడి ముంత పట్టు కొస్తా ఉంది. పసుపు పచ్చని కోక. నీలం రంగు పై పెద్ద పెద్ద పువ్వుల రయిక. కాళ్ళకు పసుపు. పచ్చనిముఖాన్ని ఎర్రనిరూపాయంత బొట్టు. ఆ ఒకేఒక జడకు మొద ట్లోనే పుట్టెడు పూలదండ. మోకాళ్ళు దిగే జారు పయిట. మెడ నంటిపెట్టుకొన్న కురచ పట్టెడి. రంగు రంగుల గాజుల జతలు పెట్టి ఏటి గట్టమ్మట పల్లమ్మ వస్తా ఉంటే.....

కళ్ళు చెమ్మగిల్లి పోయినాయి సాల్దేవుడికి. సాల్దే వుడు. కాదు, సహదేవుడు. అంటే సన్నకట్టు మీసమొచ్చిన కుర్రకారు మొగోళ్ళలోకి మొలారపు గిత్తన్న మాట! చెయ్యెత్తు పొడుగు. రెండు చేతులనిండా ఇమిడే ఛాతీ. చామనచాయ. పాలేరుతనమయినా పనితనమున్న మొగోడు. పైవోళ్ళని పనితో మెప్పించే గొప్పోడు. అలాటి సహదేవుడు నీర్సై నిలబడ్డాడంటే?...

మెల్లిగా పల్లమ్మ వచ్చేసింది దగ్గిరగా. కళ్ళతో కాటే సింది. తప్పనిసరై నోరిప్పాడు.

"ఏం, పల్లమ్మా? ముసలోడి ముంత కెండెక్కిం దియ్యాల?"

"ఏదో ఎక్కిపోయిందియ్యాల. నాప నా బాబు

**మనసులు కలిసినప్పుడు మరి దేనికి స్థానం ఉండదు. అది నిజమని తెలుసుకుని, అనుభవానికి తెచ్చుకొన్నప్పుడు ప్రపంచమంతా ఒకటైనా ఆ మనసులను వేరుపరచలేదు. మనసులు కలిసిన మనుషులు కష్టసుఖాలకు అతీతమైన స్థితి చేరుకొంటారు.**

---

మునలోడేగాని, నీకేందియ్యాల? నీ పని పడతాడు నీ అయ్యగోరు.''

''నన్నేం జెయ్యమంటావ్ మరి? కళ్లెం కుదరందే. గడ్డాడిరాలే.''

''అదేవయితే కార్నం నమ్మొద్దా నీ రైతు?''

''నమ్మకేం జేత్తాలే, పల్లమ్మా!''

''ఊఁ....''

''అది కాదు.''

''ఏది కాదు. ఊఁ...''

''ఆదే! ఇయ్యాలెండ కేడెక్కి చస్తిటితానమాఘాను.''

''ఆడావా? సొల్లేవుడో! ఆడతావ్ నువ్వు.''

''ఆడతంగాదు, పాడతగాని, యేందియ్యాల కబురు?''

''ఏదో, మాపిడికి మండపంకాడ, మేటింగంట. ఊరిపెద్దలు జేరి సెబుతరంట.''

''ఏందది?''

''ఏమోలే ఇందాం. ఆడ, మొగ ఊరందరు ఉరికి రావాలంట. మొలకి తాడు గట్టిన మొగోళ్ళందరు ముందే రావాలంట.''

''మా బలే.''

''ఏందాబలే? ఎడెక్కిందిలే.''

''పల్లమ్మో, వామోవు పాయమట్టు. నీకు...''

''వాకేమక్కల్లేదులే, పట్టు.''

గడ్డిమోపు సొల్లేవుడు నెత్తిపై పడింది. రైలు బళ్ళలా తప్పుకున్నారు. కాలిపగట్టున చెరో వైపుకు సాగినాయి ఆ పడుచు రైళ్ళు.

• • •

అంతా జనం. కోలాహలం. మండపానికి పక్కగా పెద్దలకు బల్లలు వేశారు. లైట్లు జిమ్ముంటూ వెలుగుతున్నాయి.

వేదిక నెక్కారు వేదమూర్తుల్లాగా గ్రామ నాయకులు. ఆ పనికిరాని పాలకులు ధర్మ సంగ్రామము మొదలు, స్వాతంత్ర్యం సిద్ధించినది లగాయితు, నేటి మన భారతదేశ క్లిష్ట పరిస్థితులను గూర్చి, కామాలు లేని ఏకధాటీతో గుక్క తిప్పకుండా మాట్లాడుతున్నారు, ఒకరి తరవాత మరొకరు.

గుడి విడిచిన అమ్మవార్లలాగా అయిన ఇళ్ళ ఆడవాళ్ళట రెప్పలు మూయకుండా చూస్తున్నారు మనుషుల కోసం మొగం వాచినట్టుగా.

పామర జనులు పనిపాటలు, కష్ట సుఖాలు, రైతు రాజుల పాలక కృత్యాలు వెళ్ళబుచ్చుకొంటున్నారు.

---

# కర్రి శ్యామసుందరరావు

---

చాటుమాటున చూపులు కలిసిన నూతన ప్రేయసీ ప్రియులు పలకరించుకొంటున్నారు. అవకాశాన్ని సద్వినియోగపరుచుకొంటున్నారు.

స్వాతంత్ర్యము, మానవ హక్కులు అని మాట్లాడుతున్నాడొక మహానుభావుడు. ఆ మాటలకు అర్థం తెలియలేదు చాలామందికి. కాదు, అందరికీ అనవచ్చు. కారణం ఎవరి పనులు వాళ్ళే చూచుకొంటున్నారు గనక.

మనుషు లందరితోపాటు మర్మం లేక మాటలాడుకొనే పల్లమ్మ, సొల్లేవుళ్ళపై చాలామంది కళ్ళుపడ్డాయి, ఎందుకనో?

• • •

ఎడతెరిపిలేని జనం. ఎవరి తొందర వారిది. ఎవరి భార్యఅనుమతిపై వారే, వారివారి ఆజ్ఞాపాలన గావిస్తూ, 'చెప్పినవన్నీ మరిచి పోలేదుగదా?' అనుకొంటూ చేతులలో ఉన్న వంచులు పరిచూచుకొంటూ సరుకులు కొనడంలో నిమగ్నులయి ఉన్నారు.

కొందరు పంచులు, మరికొందరు బజారు బట్టలు, లేనివారు సంత బట్టలు పట్టుకొన్నారు.

సంఘంలో లేనివారట. పాపం, వారికీ అన్నీ ఉన్నాయి. కాకుంటే వారి దగ్గిర ధనమనే దరిద్రం మాత్రం ఉండదట. అది లేకుంటే సంఘంలో లభించేది అగౌరవమేనట. అంగవైశిష్ట్యం ఎంత బాగున్నా, ప్రకృతి ఇచ్చిన ఆకృతి ముగ్ధ మనోజ్ఞంగా ఉన్నా వారు లేనివారేనట.

లేనివారు, బీదవారు సంఘంలో పనికిరాని వారు. హూఁ!

''పదలం ఎలాగ?'' పల్లమ్మ ప్రశ్న.

''పావలా అర్ధణా!'' అమ్మకందారు సమాధానం.

''ఏంది? పదలం నిరోంకాయలు పావలా అర్ధణాయా?''

''కాదు! పదలం పండోంకాయలు పావలా అర్ధనా.'' వెటకారం.

''ఓ యబ్బి, నీకు గిట్టుబాటయితే ఇచ్చే బేరం సెప్పు. లేదంటే రాదని సెప్పు. ఏందా యటకారం?''

రూపాయంత బొట్టెట్టి, మెణ్ణంటినానెట్టి, వాగు చారల కోక కట్టి, నలుగుతున్న పట్టు రయిక తొడిగి, గలగలలాడే గాజులు తొడిగి, పైట బిగలాగి బొడ్డులో దోపుకొని, సంకన సంత బుట్ట పెట్టుకొని, అచ్చంగా తన అందంతో పంతకర్చుకు వచ్చింది పల్లమ్మ.

నిండా యౌవనంలో ఉన్నది పల్లమ్మ.

పడుచుదనం. ప్రజలందరికీ ఉంటాది. రాజోళ్ళకి, బీదోళ్ళకి, ప్రపంచంలో ప్రజలందరికీ పడుచుదనం పొడుచుకొచ్చే రోజులు ఉన్నాయంట. అయినోళ్ళకి అందం ఉండదు. కానోళ్ళకది కంగారు పడి ముందే తయారవుద్ది.

మురిసి ముక్కలయ్యే మా ప్రభువుల పిల్లలకు పెళ్ళిళ్ళే యోగవంట, ఎందుకనోగాని.

ఏముంటాది? ఎవర్ని చూచినా వాళ్ళకి అంకే. లేదనీ, ఉందనీ, అదనీ, ఇదనీ ఏదో సాకు చెప్పుతారు. వాళ్ళ కళ్ళలో వాళ్ళే కారంకొట్టుకుంటారు. కడాకరుకి నోళ్ళకి కళ్ళాల్లేక, కాళ్ళకి బందాలడి, కళ్ళొదిలేసి, కంగారు మాటలాడతారు. ఏదో నాటికి ఏదీ లోచక


## ఇంకా పొడుగు ఎదగండి



నూతన శాస్త్ర పద్ధతులతో, వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి, ఆరోగ్యవంతులు కండి. స్త్రీ, పురుష లకు ఎల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి లేదు. వివరములు ఉచితం.

TOTAL HEALTH
Azad Market (A.P.V.)
Delhi-6.

**ఉచిత బహుమతి: 3 నెలలు మాత్రమే**



స్త్రీలకు సొగసు సమకూర్చు కాశ్మీర్ ఆర్టు చీరెలు, నూతనమైన ఆకర్షణీయమైన సరికొత్త డిజైన్లు, రంగులలో ఇప్పుడే వచ్చిఉన్నవి. పెద్ద సైజు. మావద్ద మాత్రమే దొరకును. డీలక్స్ చీరె ఒకటి రు. 11/-లు, 2 రు. 20/-లు 3 రు. 28/-లు 4 రు. 36/-లు రెండుగాని అంతకు మించిగాని చీరెలకు ఆర్డరు పంపువారికి బ్లౌజు ముక్క ఉచితం. ఆర్డర్లు పోస్టు పార్సెల్ ద్వారా పంపబడును.

**ARVIND AGENCIES (WAV-22)**
**P.O. Box 1408, Delhi-6.**

## శుభవార్త

**డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.**

మధుమేహము, రక్తపు పోటు, కుష్ఠు బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారు గూడ శ్రీ యోగి గారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును బడయగలరు

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును ఈ చికిత్సవల్ల దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలయును

శ్రీ యోగాశ్రమము,
పి ఓ పెదవాల్తేరు, విశాఖపటణము.



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామానూ, వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోనూ మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, విధివిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1–25 పైకముమాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.


**PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A.P.W.)**
**POST BOX NO. 86, JULLUNDUR CITY.**



## పెద్దలకు మాత్రమే!!

### దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీరు చింతపడవద్దు

## జీవన స్పెషల్



రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యవ్వనవతులుగా ఉందురు.

**ఎక్కువ ఫలితానికి:**

పాలు వాడటం మంచిది—కావలసినంత దేహవ్యాయామం వేయవలెను—గ్రుడ్లు వాడరాదు.

**ముఖ్య గమనిక:** జీవనస్పెషల్ ... ... ... మూడు వారములు ... ... మానివేయుట చాలా అవసరం. ... దాంపత్య వాంఛ అధిక మగును ఆరోగ్యం బలంచేకూరిన వెంటనే మాని వేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును ధర రు. 10/—ప్యాకింగు, పోస్టేజి అదనం.

మేము క్రొత్తగా ప్రవేశపెట్టినది:- **"అమృతలేపనం"**

"జీవన స్పెషల్"కు తోడు ... ... 25 ... సీసా 1కి రు 10/—లు నికరం. ... వ్రాయండి ... అడ్వాన్సు ఆర్డరుతో పంపవలెను ... వి. పి. ... చెల్లించవలెను ఆర్డరు ... పంపవలెను.

ఉత్తరములన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

**Manager, Jeevamritham Oushada Sala,**
**CALICUT-1, (S. INDIA)**

Chief Physician: Dr. K. N. RAMDAS. Phone 3607 & 2419

**షరా:** ... ... ... అన్ని టౌన్లలో ... కావలెను ... నిబంధనలకు వ్రాయండి


# సాల్దేవుడు

దరిద్రానికి దాసోహం చేస్తారు.

అప్పుడు కక్కిడతాయి. కాళ్ళాడవు. నిజం నిదానించి చేసిన తప్పుల మూలాన, తమ కామున్నా వచ్చిందని ఏడుస్తారు. ఏడ్చి, ఏడ్చి ఏ కాకుల్లాగ సంఘంలో భంగపడి పరువుకోసం బ్రతుకుతారు. ప్రజల మొగాలు చూడలేక నడత అని నచ్చ జెబుతారు. వారిని ఏమనాలి? హూ! మహానుభావులు!

ప్రజలందరి గొంతుకల్లోను పల్లమ్మ పలవరింతలే. పైకంటే తంటా. అనకుంటే మనస్సు ఆరాటంతో అనమంటూంది. ఎలాగ?

ఎవరిమట్టుకు వాళ్ళేమాట అనలేక, కళ్ళు వదిలేసి, కాళ్ళకాజ్ఞాపించి, పల్లమ్మ పోయే దిక్కుకే అనాలోచితంగా చూస్తున్నారు. వెనకాలే వెడుతున్నారు. ఎందుకనో గుటకలు మింగుతున్నారు.

వంత పరుకులు కొనుక్కొని పల్లమ్మ మెల్లిగా ఎళ్ళి పోతున్నాది, వాళ్ళ గూడెం.

ఎదురుగా వస్తున్నాడు సాల్దేవుడు. సంతకి మూడు వీధుల మొగలో ఎదురుపడ్డారు.

"ఏంది ఎండెక్కింది?" పల్లమ్మ.

"ఏటికాడ ఎడ్లబండి బోర్లబడి, వచ్చేతలికి ఎండెక్కింది."

"ఆ! నీవు పడిలేవా?" ఆదుర్దా.

"లేదు. నే ముందు నడుస్తుండ. మా కామందు కంగారు పడ్డాడు. ఎలవల గిత్త గెంతింది. రోజా ... తప్పింది. బండి బోర్ల పడింది. రైతు కుతకల బడ్డాడు. అంతే."

"పోన్లే. ఏం కొంటవ్? సంత కర్చులో చమక్కు."

"ఏముంది? కాయలే."

"అంతేనా?"

"పళ్ళున్నయ్యా మరి?" వెటకారం.

"బాగుందిలే! నువ్వెప్పుడింతే." చిలిపితనం.

"ఎళ్ళి కొను. ఎండెక్కింది."

"ఉహూ! పల్లెమ్మా, ఇయ్యాల మూడు గంటల కాడ మునిసిబిచెట్టు చేలోకి పోతా. నీ మువలోడు కాడికి..."

"ఇంకే. నేనటొస్తా...." దిగంతాలను దాటినంత ఆనందం ఆవరించింది పల్లమ్మలో. ముఖంలో కనుపించే చిరునవ్వు అమె మనోభావాన్ని వెదజల్లుతూంది.

గోడంకు చెవులుంటాయని, ప్రజలంటే ప్రజ్వరించిన అగ్ని అని తెలియని, ప్రకృతి పాటలతో జాటలలో పచార్లు చేసే మధుర మనస్తత్వాలు గల పేదలు. కల్లాకపటం లేని, నిష్కళంకమైన తమ హృదయాలు విప్పి, అలవాటుగా చెప్పుకుంటున్న మాటలు పనిలేని, పనికిరాని ప్రజ వింటున్నదని, దాని పరిణామం ఎలా ఉంటుందోనని ఊహించవలసిన పనేముంది?

పకాళించి నవ్వుకుని ఎవరికి వారుగా ఇంటికి, సంతకు వెళ్ళిపోయారు పల్లమ్మా, సాల్దేవుడూను.

• • •

"పూట తిండికి టికాణా లేదు. రెక్కలమ్ముకొని బతుకుతున్నాడే! కట్టాలంటే బట్ట సరైంది లేదే!

నట్టింట ఈత చాప, నడికొప్పు చిరుగు గొడుగు కొంప! ఈడంటదానికి నచ్చాడు! పరువు పతిష్ట లేదో? అయిన మన గూడెం పేరు గంగలో పోసింది. ఏటి గట్టుమీద ఏలాకోలాలా, పీటంగు చీకట్లోను, సంత పందిట్లోను సల్లార్చుకొంటాలా. ఎంత పని చేసింది! ఇంతకాడి కొచ్చాక కులం తప్పేసి మాత్రం ఏంటి లాభం?'' గంభీరస్వరంతో రాక్షసాకారంతో నిప్పులు గక్కుతూ ఉగ్రరూపంలో ప్రశ్నించాడు కులంవారి నందరినీ కులపెద్ద వాగయ్య.

అది కులాచారమట. ఎవరు తప్పు చేసినా వాళ్ళ గుడికాడ పోగై తప్పు విచారించి, తప్పేసి, (జరిమానా) ఆ తప్పు డబ్బుతో కుల పెద్దలు సారా తాగుతారంట. తప్పేసిన పెద్దల తప్పుకు తప్పెవరెయ్యాలో?

'అవును. ఇది మనవల్ల కాదు. గ్రామ పెద్దలకు, ప్రెసిడెంటుగారికే అప్పగించాలి. అయినోరి కమతగాడు అడ కూతుర్ని ఇలా చేత్తే ఎలాగ బతకటం? ఇయ్యాలిదయింది. రేపిది దారవుద్ది' అను కుంటూ అందరూ సమూహంగా లేచిపోయారు.

పల్లమ్మ, సొల్దేవుళ్ళ చేతులు కలిపి కట్టబడి ఉన్నాయి. గోల చేసుకొంటూ, తోసుకుంటూ తీసు కెళ్ళారు.

• • •

ప్రెసిడెంటుగారట. ఆ వికృతాకారం చూస్తే ఏడుపొస్తాంది. ముదనష్టపు ఆస్తులు మేటవడి ఆ గ్రామమే కాదు, చుట్టుపట్ల గ్రామాల ఆస్తులనీ ఆక్రమించి రాగి పట్టా లేని దుర్మార్గపు రాజయ్యా డంట!

''ఏమంటావురా, సొల్దేవుడూ!'' గద్దించాడు ప్రెసిడెంటు.

ఆలోచించాడు సొల్దేవుడు...

''కోరెత్తావంటే పేలుస్తాను. ఇదిగో, చూచావా? గుండెల్లోకి బారుపెడతాను. నా కోరిక తీర్చు. మాటాడకు. పరవాలేదు. గడ్డివామి వెచ్చగా హాయిగా ఉంటుంది. పరుండు. కళ్ళు మూసుకో.'' అందాల రాశి. మందభాగ్య. అభాగిని. నిరుపేద. పని చేసి బతికే నాగరత్నం ఆనాడు పలిగిన తీరు.

''నీ భర్తనే కాదు, నీ భర్త వంశాన్ని కూడా నాశనం చేస్తాను. నాకు అడ్డొచ్చేవాడు ఈ లోకంలో ఉండడానికి వీల్లేదు. చెంబ్బు పంతకం. అంతటితో నీ పని అయిపోతుంది. హాయిగా బతకచ్చు నువ్వు. ఎవరిదీ ఆస్తి? నిన్ననుభవించి, నీ ఆస్తిని ఎలా విడిచిపెడతాను? కానీ.'' చేసిన తప్పిదానికి భర్తనూ, ఆస్తినీ అర్పించిన రంగనాయికి.

''కాదు. మీరు, మీరే అలా అంటే ఇక నేనా ఊచలు లెక్కించాలి. నన్ను బతికించి బయట పెట్టే భారం మీదే.'' పెదబాబు కాళ్ళా వేళ్ళా పడుతూండగా తన బాల్యంలో చూచిన ఆ వాదర్శం కాని ప్రసిడెంటు మాటల భావార్థం ఈనాడు ఆలోచించాడు సొల్దేవుడు.

''ఏం? మాట్లాడు.'' గర్జన.

''మేము ఏ పా...వ...ము...'' వణుకు తున్నాడ సొలే వుడు.

''ఎరుగుడుము.'' పల్లమ్మ ప్రతిఘటన.

చెళ్ చెళ్ మంది కొరడా.

''బంధించబడి, చెప్పరాని తప్పు చేసినా గొప్పతనం వస్తుందనా మీకు ఈ నిర్భయం? పెద్దలంటే గౌరవం లేదా? చిన్నా పెద్దా వివక్షత లేదా? ఎంత మార్పు వచ్చేసింది సంఘంలో!

''తారతమ్యం లేదు. వివక్షత లేదు. భయం లేదు. భక్తి లేదు. కుల మత భేదం లేదు. అధికార గౌరవం లేదు. పాలికాపుగా పనిచేసే మీరు పరమ దయాళువుగా పూజించవలసిన నాతో సమాధానాలు చెప్పే స్వాతంత్ర్యం ఎవరిచ్చారు మీకు? హాఁ!''

చెళ్ చెళ్ చెళ్ మని పేలూంది కొరడా.

ఊరి మధ్యగా ఉన్నది మండపమట. అది ఎంతటి పవిత్ర మందిరమో? ఒక గోరీలా కట్టబడి ఉన్నది. దానికి బంధింపబడి ఉన్నారు, ప్రేమైకమూర్తులు, పవిత్ర హృదయులు.

''ఒరేయ్ నారిగా, తప్పు విషయం తరవాత ఆలోచిద్దాం గాని వీరి మొండి సమాధానానికి ముందు ఇదిగో నీ చెంబ్బు లాగేవరకూ కొట్టు. బహు పరాక్!'' ఆన.

ఆహా! ఆ కఠోర ఆజ్ఞాపాలనం జరుగుతూంది.

ఆ సుందర మూర్తులు కన్నులు మూసు కొన్నారు. దేహాలు దెబ్బల కర్పించారు. మారు మాట లేదు. అబ్బా అనరు. ఉవ్వెత్తున పొంగిపోయి కొడుతున్నాడు బంటు.

అరగంటకు ఆగాడు.

తల వంచాడు సొల్దేవుడు.

ఆనందంగా, ఆ అనుబంధానికి తన దేహబంధం మాత్రం ఉంచి, స్థిర బంధం విదిలించుకొని, తదేకంగా తనే, అతనే కావాలన్నట్టుగా చూస్తూ, నిశ్చలంగా నిర్మలంగా నిలబడింది, పవిత్రురాలు పల్లమ్మ దేహం.

ప్రతిన తీరినట్లుగా ''పీడని వెలి వెయ్యండి. దానిని తీసుకొని వెళ్ళి ఇంట్లో పెట్టుకోండి. ఇదే వారి తప్పుకు తగిన శాస్తి'' అంటూ కట్టిన కట్లు సడలించి చలనం లేని పల్లమ్మను పలకరించాడు ప్రెసిడెంటు.

కొయ్యబారి పోయాడు సొల్దేవుడు. ఉప్పెనలా ఉడికిపోతున్న ఉద్రేకంతో ఆత్రతతో తహతహలాడి పోతున్న గుండెతో పల్లమ్మను పట్టుకో బోయాడు.

పక్కవారు వచ్చి పడ గెంటారు.

కన్నీటి ధారతో కాళ్ళపై పడ్డాడు.

పల్లమ్మ ఆత్మ ప్రశాంతంగా పకాళించి నవ్వుతూంది పైన. కుప్పలాగా కూలిపోయాడు. భూదేవిని బాధిస్తున్నాడు.

జనవాక్కు. గుప్పు మన్నది వార్త.

పల్లమ్మను పాతేశారు. పెద్దలు పూనుకున్న కార్యం మూలాన గోరీ కట్టారు కాలవ గట్టున పుంతలో.

లోకాచారంగా పోలీసులు వచ్చారు. కేసులు నడిచాయి. ధర్మాన్ని ధనంతో కొన్నారు పుణ్యాత్ములు.

ఏకచ్ఛత్రాధిపత్యం చేశాడు ప్రెసిడెంటు కొంత కాలం. సొల్దేవుడు సంచరిస్తున్నాడు. తదేక ధ్యానంతో తల్లడిల్లి తూంటాడు. ఒళ్ళు మడులు తిరిగింది. భవతి భిక్షాందేహిగా బతుకుతున్నాడు.

మానం కాలానికిచ్చింది. దేహం ధ్యేయానికిచ్చింది. అయినా పల్లమ్మ పేరు మరుగున పడింది. లోకం ఆ గ్రామ ప్రజావళి మారిందంటుంది. అదెంత నిజమో? గోరీ దారి పక్కగా మాత్రం ఉంది.

అంతా చూస్తూ ఆ యేరు నిరంతరాయంగా పారుతూనే ఉంది. అది ప్రకృతి.

• • • •

దూడలు కాలవలో మునిగి తేలుతున్నాయి. కేరింతాలతో దూడలకాడ పిల్లలు అల్లరి చేస్తూ గోరీలో జేరారు.

## సమ్మోదం

### మువ్వ వృషాద్రిపతి

ఈ కనుపించిన యందం
నా కనుగొలకుల బంధం.
తొలి సంజవెలుగులోన
పులకించి హృదయవీణ
పలికించె మధురరావం
తులకించెను సుగుణ భావం.
అమరాగ డోల లోన
కనిపించె లేత సోన.
విరిమల్లెతోట కందం
తిరుగాడు లేటి చందం.
నవమేఘ పంక్తి దాగె
లవణిల్లి మెరుపు తీగె.
ప్రియురాలి మదన తాపం,
పయనించు ప్రియుని రూపం,
తిలకించి నువ్వు పువ్వు
ఒలికించు చిన్ని నవ్వు
ఈ కుసుమించిన డెందం
లో కదలించెడి నానందం. *

కోతి కొమ్మచ్చని తోక లేని కోతుల్లా ఏకమయ్యారు. ఏమనుకొన్నారో ''చెయ్యండిరా గోల'' అన్నాడొకడు.

''అవ్వ్రా ఇది గొప్పోళ్ళ గోరీ! గోల చెయ్యాలి. చెయ్యండి'' అన్నాడు మరొకడు.

ఎవరో దారే పోయే ముసలాడు ఒకడన్నాడు: ''అనకండి బాబూ. అనకూడదు. అనకండి.''

''ఏం?''

''అది భయానకం.''

''అంటే?''

''అపరాధం.''

''అనలేవరు నువ్వు?'' అందరు.

''సొల్దేవుణ్ణి.'' ★